## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో కోవూరు ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఈస్ట్ గోదావరి జిల్లా కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దేవస్థానంనకు విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు- కేతు పూజ అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.



మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను దేవస్థానం వేద పండితులు శేషవస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. దేవస్థానం వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఫోటో రైట్ అప్ కోవూరు ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దేవస్థానం అధికారులు

## రాజమండ్రికి శ్రీకాళహస్తి బీజేపీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాజమండ్రిలో జరుగు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో రాజమండ్రికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కో కన్వీనర్ మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ వి రమణ, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్‌నాథ్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుప్పా ప్రసాద్, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు మండల అధ్యక్షులు వెదం క్రిష్ణయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు ఈగల బాలాజీ రాయల్ , ప్రధాన కార్యదర్శి పుణ్యం డిల్లీ కుమార్ , ఇమ్మిడి శెట్టి మోహన్ రావు, సజ్జా హరిష్ రాయల్ పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీదేవి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అర్చకులాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతుకుంటపల్లిలో ఘనంగా ధ్వజారోహణం

**ఈనెల 11 నుండి 21వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహణ**

**అంగరంగ వైభవంగా మహాభారత మహోత్సవాలు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం అనుప్పల్లి పంచాయితీలో గల నూతుకుంటపల్లి, బిరమాకుల కండ్రిగలో ఉన్న శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో వార్షిక మహాభారత మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ కార్య నిర్వాహకులు, కమిటీ సభ్యులు తెలిపారు.



ఆదివారం ఉదయం 9 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు, మహాభారతంలో భాగంగా ఈనెల 11 నుండి 21 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటలకు హరికథా కాలక్షేపం ఉంటుందని చెప్పారు. ప్రతిరోజు రాత్రి 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర నాట్య కళామండలి వారిచే నాటకములు ప్రదర్శిస్తారని, ప్రతిరోజు రాత్రి ద్రౌపతి దేవిని ఆలయ ప్రాంగణం చుట్టూ వివిధ రకాల వాహనాలలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. ఈ మహాభారతానికి స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉభయ దాతలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నవోదయ పాఠశాలకు ఎంపికైన తేజశ్రీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** నవోదయ పరీక్ష ఫలితాల్లో పెద్దపంజాణి మండలం చలమంగళం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న ఎం.తేజశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తల్లిదండ్రులు తెలిపారు. మండలంలోని చలమంగళం గ్రామపంచాయతీ, సూలేరుగుట్ట గ్రామానికి చెందిన చిరంజీవి, ప్రభావతిల కుమార్తె తేజశ్రీ మదనపల్లిలోని నవోదయ విద్య కేంద్రంలో తేజశ్రీకి 6వ తరగతిలో సీటు లభించింది. తేజస్వి తండ్రి చిరంజీవి ఎండియూ వాహనాన్ని నడుపుతూ జీవనాన్ని సాగిస్తున్నాడు. తేజశ్రీ తల్లిదండ్రులు ఇరువురు చదువు విషయంలో శ్రద్ధ చూపుతూ విద్యాపరంగా ప్రోత్సహించి విద్యాపరంగా తేజశ్రీ అనుమానాలను నివృత్తి చేసేవారు. ఈ సందర్భంగా తేజశ్రీ నవోదయ పాఠశాలకు అర్హత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు తేజశ్రీని అభినందించారు.

# చంద్రగిరి కోటలో వెలుగులు కనుమరుగు

(మొదటిపేజీ తరువాయి)

మెరుపులతో కూడిన భారీ వర్షం చంద్రగిరిలో పడింది. ఈ వర్షం కారణంగా చంద్రగిరి కోట రాజమహల్ గోపురంపై పిడుగు పడింది. పురావస్తు శాఖ అధికారులు ఎర్త్ అరెస్ట్ పెట్టకపోవడం వల్ల రాజగోపురం పిడుగుపాటుకు కొంత భాగం పాక్షికంగా దెబ్బతింది. అంతేకాకుండా సౌండ్ అండ్ లైటింగ్ షో మళ్లీ మరమ్మతులకు గురైంది. పిడుగుపాటుకు గురవ్వడంతో లైట్ అండ్ సౌండ్ షో కంట్రోల్ బోర్డు, సిగ్నల్ ప్రోసెసస్ బూస్టర్లు, కేబుల్స్, అత్యాధునిక లేజర్ లైట్ లు కాలిపోయాయి. ఈ షోను ఏర్పాటు చేసిన సంస్థ ఇంజినీర్లు పరిశీలించి షో కంట్రోల్ బోర్డుని మరమ్మతులు చేయాలంటే 80 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో 2019 సంవత్సరం జూన్ నెల నుంచి ఈ షో ప్రదర్శన లేదు. షో నిలిపివేయడం ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల రూపాయలకు పైగా నష్టం ఏర్పడింది.

**బోటింగ్ ఎక్కడ...?** చంద్రగిరి కోటలో పర్యాటక శాఖ అధికారులు లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటుతోనే బోటింగ్ కూడా ఏర్పాటు చేశారు. లైట్ అండ్ సౌండ్ షో మూసివేసిన రోజునే బోటింగ్ కూడా మూసివేశారు. బోట్లు మరమ్మతులకు గురవ్వడంతో వాటిని రిపేరు చేయక అలానే వదిలివేయడంతో చంద్రగిరి కోటలో బోటింగ్ లేదు. దీంతో పర్యాటకులు బోటింగ్ చేయాలనే వచ్చే ఇక్కడ సౌకర్యం లేకుండా పోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎక్కువ మంది చంద్రగిరి కోటకు వస్తుంటారు. విద్యార్థులు బోట్లలో తిరగడం అంటే మహా సరదా. కాని బోటింగ్ ఎత్తివేసి దాదాపు సంవత్సరం రోజులు కావడంతో విద్యార్థులు నిరాశ చెందుతున్నారు. దీని ద్వారా కోటకు ఏడాదికి పదిన్నర లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. ఇకనైనా పర్యాటకశాఖ అధికారులు స్పందించి



చంద్రగిరి కోటలో లైట్ అండ్ సౌండ్ షో, బోటింగ్ ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

### బోటింగ్ లేకపోవడం బాధాకరం..

చంద్రగిరి కోటలో ఎంతోమందిని అలరించిన బోటింగ్ లేకపోవడం బాధాకరం. ఉన్న బోట్లు మరమ్మతులకు గురై సంవత్సరం రోజులు కావస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యం ఎత్తి చూపుతుంది. ఇక్కడికి వచ్చిన ప్రతిసారి బోటులో తిరగడం అలవాటు. కానీ ఇక్కడ బోట్లు లేకపోవడంతో నిరాశగా వెళుతున్నాం. అధికారులు స్పందించాలి.

**అనిత, పర్యాటకురాలు, నాగాలాపురం**

### తగ్గిన పర్యాటకులు..

చంద్రగిరిలో ప్రతిరోజు పర్యాటకుల సంఖ్య మరీ ఎక్కువగా ఉంటుంది. గత సంవత్సరం రోజులుగా చంద్రగిరి కోటలో లైటింగ్ అండ్ సౌండ్ షో బోటింగ్ లేకపోవడంతో పర్యాటకులు గణనీయంగా తగ్గారు. స్థానికులు చంద్రగిరి కోట వెళ్లాలన్న బాధపడుతున్నాం. ప్రభుత్వం స్పందించి చంద్రగిరి కోటలో బోటింగ్, లైటింగ్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేయాలి.

**యశ్వంత్, పర్యాటకుడు, నెల్లూరు**

# భూ- వినియోగ మార్పిడి చేశారా?

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారాలుగా మార్చడం వంటి భూమి యొక్క ప్రయోజనాన్ని మార్చడాన్ని భూ మార్పిడి అంటారు. భారతదేశంలో, ఈ ప్రక్రియ కొన్ని దశలను కలిగి ఉంటుంది: దరఖాస్తు: స్థానిక రెవెన్యూ డిపార్ట్‌మెంట్ లేదా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వద్ద ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేయడం ద్వారా ప్రారంభించండి. భూమి ఇప్పుడు దేనికి ఉపయోగించబడుతుందో, మీరు దానిని దేనికి ఉపయోగించాలనుకుంటున్నారో వివరించండి.

**తనిఖీ చేయండి...** అధికారులు మీ దరఖాస్తును సమీక్షించి, కొత్త వినియోగానికి అనువుగా ఉందో లేదో తెలుసుకోవడానికి సైట్‌ని సందర్శిస్తారు.

**క్లియరెన్స్‌లను పొందండి...** మీ దరఖాస్తు ఆమోదం కోసం టౌన్ ప్లానింగ్ మరియు పర్యావరణం వంటి వివిధ విభాగాల ద్వారా వెళుతుంది. ప్రజలకు చెప్పండి: వారు మీ ప్రణాళికలను వార్తాపత్రికలు మరియు ఆన్-సైట్ నోటీసుల ద్వారా ప్రజలకు తెలియజేస్తారు, అభిప్రాయాలను అడుగుతారు.

**నిర్ణయ సమయం:** అభిప్రాయం ఆధారంగా, అధికారులు మీ అభ్యర్థనను ఆమోదించాలా వద్దా అని నిర్ణయిస్తారు. అవును అయితే, వారు మార్పిడి ఆర్డర్‌ను జారీ చేస్తారు. మీరు మార్పిడి రుసుమును చెల్లించాలి, ఇది స్థానం, పరిమాణం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. రికార్డ్‌లను అప్‌డేట్ చేయండి: చివరగా, కొత్త వినియోగ వర్గాన్ని చూపిస్తూ "మ్యుటేషన్" కోసం దరఖాస్తు చేయడం ద్వారా ల్యాండ్ రికార్డ్‌లను అప్‌డేట్ చేయండి. అంతే! వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్‌గా ఎలా మార్చుకోవాలో పరిశీలించిన తర్వాత, ఈ ప్రక్రియకు ఎంత సమయం పడుతుందో చూద్దాం. భూమిని మార్చడానికి పట్టే సమయం మారుతూ ఉంటుంది కానీ సాధారణంగా చాలా నెలల నుండి ఒక సంవత్సరం వరకు పడుతుంది. కొన్ని విషయాలు దీన్ని ఎక్కువసేపు చేయగలవు: ఎక్కువ డిపార్ట్‌మెంట్లు చేరి ఉంటే అనుమతుల కోసం ఎక్కువ సమయం ఉంటుంది.ప్రజలు ఆందోళనలు కలిగి ఉంటే, అధికారులు వాటిని పరిష్కరించాలి, పనులు మందగిస్తాయి.కొన్ని స్థలాలు సాధారణ ప్రక్రియల కారణంగా వేగంగా ఉంటాయి, మరికొన్ని బ్యూరోక్రాటిక్ జాప్యాల కారణంగా నెమ్మదిగా ఉండవచ్చు. భూమి పరిమాణం: పెద్ద ప్లాట్‌లకు మరిన్ని వ్రాతపని, క్లియరెన్స్‌లు అవసరమవుతాయి, దీని వలన ప్రక్రియ ఎక్కువ అవుతుంది. వ్యవసాయ భూమిని నివాస వినియోగానికి మార్చడానికి అవసరమైన పత్రాలు మీరు ఏ రాష్ట్రంలో ఉన్నా, భూమిని వ్యవసాయం నుండి నివాసంగా మార్చడానికి అవసరమైన పత్రాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ మార్పిడి అప్లికేషన్‌తో పాటు అవసరమైన పేపర్లు మీ గుర్తింపు కార్డు, సేల్ డీడ్ కాపీ, వారసత్వంగా వచ్చినట్లయితే, విభజన దస్తావేజు కాపీ హక్కులు, కౌలు మరియు పంటల రికార్డు, భూమి మ్యుటేషన్ స్థితిని చూపే పత్రాలు, నిల్-ఇంకంబరెన్స్ సర్టిఫికేట్ సర్వే మ్యాప్‌లు, భూమి యాజమాన్యాన్ని నిర్ధారిస్తూ 7/12 సారం స్థానిక కౌన్సిల్ లేదా పంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెటు భూమి ఆదాయం కోసం చెల్లింపు రసీదు ఆన్‌లైన్ దరఖాస్తులను అనుమతిస్తాయి. ఆన్‌లైన్ భూ మార్పిడి కోసం ధరణి పోర్టల్‌ను ఉపయోగించండి. మీ దరఖాస్తును ట్రాక్ చేయవచ్చు, మార్పిడి ప్రమాణపత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీరు పత్రాలను కోల్పోతే, చింతించకండిబీ మీరు వాటిని రెవెన్యూ విభాగం లేదా పట్టణ ప్రణాళిక అధికారుల నుండి పొందవచ్చు.

కలెక్టర్ మీ దరఖాస్తును స్వీకరించిన తర్వాత, యాజ మాన్య పత్రాల ద్వారా వారు మీ క్లెయిమ్‌లను ధృవీకరిస్తున్నందున, ప్రభుత్వం జారీ చేసిన కన్వర్షన్ సర్టిఫికేట్‌ను స్వీకరించడానికి 3 నుండి 6 నెలల సమయం పడుతుంది. గుర్తుంచుకోండి, మీ భూభాగం, మీ రాష్ట్ర కలెక్టర్ రేటు ఆధారంగా వ్యవసాయ భూమిని నివాస వినియోగానికి మార్చడానికి చిన్న రుసుము ఉంటుంది. ఈ ఛార్జీలు ఎలా పనిచేస్తాయో వివరిద్దాం. వ్యవసాయ భూమి నుండి నివాస భూమి మార్పిడి రుసుము మీరు వ్యవసాయ భూమిని నివాస స్థలంగా మార్చినప్పుడు, మీరు ఒక పర్యాయ వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్ ల్యాండ్ కన్వర్షన్ ఫీజులకు చెల్లించాలి మరియు మీరు ఎక్కడ ఉన్నారో అనగా గ్రామీణ ప్రాంతమా, పట్టణ ప్రాంతమాను బట్టి మొత్తం మారుతుంది. కాబట్టి సంబంధిత అధికారులు అక్రమ లే అవుట్లు, కన్వర్షన్ లేకుండా చేపట్టిన నిర్మాణాలను గుర్తించండి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుదాం అంటూ ప్రజలు ముందుకు వస్తున్నారు.

## తలనీలాల హక్కు బహిరంగ వేలం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల సముద్ర అగ్రహారం లో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో నిర్వహించే ఆడి కృత్తిక ఉత్సవాలలో తలనీలాలు ప్రోగుచేసుకునే గేటు,అంగళ్లగేటు, లడ్డుప్రసాదం గేటు హక్కులను ఈనెల 15వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ఆలయంలోనే వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవాదాయ కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ భరణి నక్షత్రం,29 వ తేదీ ఆడి కృత్తిక ఉత్సవాలు ఆలయంలో నిర్వహిస్తున్నందున ఈ వేలంపాటను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేలంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చునని, అంగళ్ళు,మోటార్ బైక్ గేటు, లడ్డూప్రసాధం గేటు మొత్తం వేలంపాట అనంతరం మొత్తం రూపాయలు అదే రోజు చెల్లించి రశీదు పొందవలనన్నారు.

## తెలుగు యువత అధ్యక్షులకి సన్మానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుజాల కిషన్ జన్మదిన సందర్భంగా కార్వేటినగరం మండల యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఢిల్లీ బాబు రెడ్డి ఘనంగా సన్మానించారు.

## 9న సుబ్రమణ్య స్వామి ఆలయం తలనీలాల వేలం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృతి సంబంధించి మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వకధికారి కృష్ణ నాయక్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.20,000 డిపాజిట్ కట్టి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## ఓం సాయిరాం చారిటీస్‌కి ఫ్యాన్లు బహుకరణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వివేకానంద కోచింగ్ సెంటర్ విద్యార్థిని మోనిషా జన్మదిన



వేడుకలను ఓం సాయిరాం చారిటీస్ నందు జరుపుకుంది. ఆదివారం పుట్టిన రోజు సందర్భంగా 3 ఫ్యాన్‌లను అందించింది. తన జన్మదినాన్ని ఈ విధంగా జరుపుకోవడం చాలా సంతోషమని తెలిపింది. చారిటీ కార్యాలయం లోనే కేక్‌ను కట్ చేసి వృద్ధులకు తినిపించింది. చక్కటి ఆలోచన చేసినందుకు మోనిషాను కోచింగ్ సెంటర్ కన్వీనర్ మల్లికార్జున అభినందించారు. ఈ కార్యక్రమంలో తన తల్లితండ్రులు బాబు, లక్ష్మి, సాయిరాం చారిటీస్ నిర్వాహకురాలు కళ్యాణి పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా



విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరు కార్పొరేషన్ మాజీ మేయర్ కటారి హేమలత ను ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్ ఆధ్వర్యంలో నగర పాఠశాల సంస్థ ఉపాధ్యాయులు మాజీ మేయర్ కటారి హేమలత ను దుశ్శాలవ తో ఘనంగా సత్కరించారు. వారు 2024 సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ కూటమి పార్టీల గెలుపుకు అహర్నిశలు కృషి చేశారని మాజీ మేయర్ కటారి హేమలత ను అభినందించారు. అనంతరం నగర పాలక సంస్థ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను మాజీ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం జగ్గ మధు,ఆదిత్య, మహబూబ్ భాషా పాల్గొన్నారు.



## జనసేన జెండా ఆవిష్కరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సర్పంచ్ పవన్, నియోజక వర్గంలో కలియుగ దాన కర్ణుడు పలని రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. నియో జకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ పొన్న ఇంచార్జి సతీమణి స్రవంతి రెడ్డి, ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజారత్నం రాజు, నియోజక వర్గ కోఆర్డినేటర్ ప్రకాష్ రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు యువరాజ్, పాలసముద్రం మండల ఉపాధ్య క్షులు రాఘవ, కార్వేటినగర్ మండల ఉపాధ్యక్షులు సెల్వి, నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి అన్నామలై, సీనియర్ నాయకులు శేఖర్, ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రుద్ర, వెదురు కుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, యువజన అధ్యక్షులు సతీష్, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, వెదురుకుప్పం మండలప్రధాన కార్యదర్శి బెనర్జీ, నియోజక వర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, ఎస్ఆర్ పురం మండలఉపాధ్యక్షులు చార్లెస్, ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఆ భూములు మా సొంతం

**మా తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వస్తుంది.. హథి రాంజీ మఠానికి చెందినవి కావు**

**ఎవరైనా మా భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు.. ఎంత పెద్ద వారైనా ఉపేక్షించేది లేదు**

**అంతేకాకుండా చట్టపరంగా ఆక్రమణదారులు, కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం**

**బాధితుడు కొచ్చి శేషగిరిరావు హెచ్చరిక**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భూములు మా సొంతం... మాతాతల నుంచి వంశపారంపర్యంగా వస్తున్నాయి. అలాంటి భూములను ఎవరైనా భూకబ్జాదారులు, ఆక్రమణదారులు కబ్జా చేస్తే ఊరుకునేది లేదు. ఇప్పటికే కొంత భూములను కొంత మంది కబ్జాదారులు కబ్జా చేసినట్లు మా దృష్టి కి వచ్చింది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా మా భూములకు సంబంధించి ఓ ప్రభుత్వ అధికారి లేనిపోని ఆరోపణలు చేసి ఉన్నారు. ఆయన మాటల్లో నిజం లేదు. మాకు వంశ పారంపర్యంగా రావాల్సిన భూములను గురించి రెవెన్యూ, కోర్టులో కేసులు అన్ని కేసులు అన్ని కేసులు నడుస్తున్నాయి. అన్ని కేసులు కూడా మాకు అనుకూలంగానే తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ అధికారులను వినతిపత్రాలు ద్వారా కోర్టు ద్వారా అభ్యర్థనలను చేస్తున్నాము. కానీ ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా మా తాత ముత్తాతల నుండి వంశంపారంపర్యంగా వస్తున్న భూములకు సంబంధించి సర్వేలు కానీ మ్యాపింగ్ గాని చేయలేదు. దానిపై కూడా పోరాటాలు చేస్తున్నాము. కొత్త ప్రభుత్వం లోనైనా మా భూములు మాకు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాం. బాధితుడు వచ్చి శేషగిరి రావు తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ లెక్కదాఖలా సర్వే నంబర్ 13,15,17/2,17/3,17/5 ల భూములకు సంబంధించిన 87.87 ఎకరాల భూమి మా తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వస్తుంది. మాకు తెలియకుండా కొంతమంది భూ కబ్జాదారులు ఆసర్వే నంబర్లతోని కొంత భూమిని ఆక్రమించుకొని ఇండ్లు రోడ్లు వేసుకున్నట్లు మా దృష్టికి వచ్చింది. మాకు తెలిసినంతవరకు అక్రమంగా కట్టిన ఇండ్లను తీసి వేయడం జరిగింది. తిరిగి భూకబ్జాదారులు ఇండ్లు అక్రమంగా కడుతున్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు కోర్టు ద్వారా పర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్ ను తీసుకురావడం జరిగింది. అయితే భూకబ్జాదారులు ఇంకా ఎక్కువగా భూమిని కబ్జా చేస్తూ మా పైకి దాడికి దిగుతున్నారు. అంతేకాకుండా కొత్తగాఅధికారంలోకి వచ్చిన తర్వాత హథి రాంజీ మఠానికి చెందిన ఓ అధికారిపై సర్వే నెంబర్లు గల భూమి హథి రామ్‌జి మఠానికి చెందిందని పత్రికా ప్రకటనలను ఇవ్వడం అంతే కాకుండా భూ హక్కుదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మేమే త్వరలో కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారుల ద్వారా మా భూములను మేము స్వాధీనం చేసుకుంటామని తెలియజేశారు. అంతేకానీ మాకు సర్వహక్కులు కలిగి మా తాత ముత్తాతల నుంచి వచ్చిన ఆస్తులను ఎవరైనా ఆక్రమించుకోవడానికి కానీ అక్రమంగా ఇల్లు కట్టుకున్న గాని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొచ్చి శేషగిరిరావు హెచ్చరికలు జారీ చేశారు.



## పూరిల్లు కాలిపోయిన కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలం లోని శ్రీవెంకటేశ్వర గిరిజన కాలనీ,ఇందిరా నగర్ గిరిజన కాలనీలో రెండు వేర్వేరు సంఘటనల్లో పూరిల్లు కాలిపోయి, రెండు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఆదివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తహశీల్దార్ ఉదయభారతి బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇందిరా నగర్ గిరిజన కాలనీకి చెందిన శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయంను స్థానిక నాయకుడు ఆడిపూడి సుదర్శన్ రెడ్డి,మండల టీడీపీ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, ప్రత్యేక చికిత్స అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాండూరు సర్పంచ్ కవిత, ఇందిరానగర్ సర్పంచ్ సల్ల వీరభద్రయ్య, క్లస్టర్ ఇంచార్జి నాగరాజు యాదవ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఏ వరలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి,నియోజకవర్గ ఐటీడీపి సంతోష్ కుమార్, ప్రతాప్ రెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి నాగరాజు యాదవ్, అదిశేషు, ఐటీడీపి శంకర్, కోటి, మండలం టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కిరాత వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఆషాడ మాసం సందర్భంగా శ్రీశక్తి పీఠంలో వారాహి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా రెండో రోజు ఆదివారం శ్రీ వారాహిని దేవి శ్రీ కిరాతవారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట సమీపాన కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర నంద భారతి మహాస్వామిచే నిర్మించిన శ్రీ శక్తి పీఠంలో ఆషాడ మాసం సందర్భంగా శ్రీ వారాహి నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు శ్రీ వారాహిని అమ్మవారు శ్రీ కిరాత వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవకు మేల్కొల్పి వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయం నిర్వాహకులు మాట్లాడుతూ వారాహిని అమ్మవారిని ఆషాడ మాసంలో దర్శించు కోవడం వల్ల కష్టాలు తొలగతాయన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో మనం చేసే ప్రతి పని విజయం కలుగుతుందన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి ఎల్ మురుగన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని కేంద్ర సహాయ మంత్రి ఎల్ మురుగన్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల కేంద్ర సహాయ మంత్రి ఎల్ మురుగన్ మీడియాతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మూడవ సారి బిజెపి చారిత్రాత్మక విజయం అందుకుందన్నారు. కేంద్ర కాబినెట్ లో తమిళనాడు ప్రజల పక్షాన సేవచేసేందుకు కేంద్ర సహాయ మంత్రిగా నాకు అవకాశం దక్కిందని తెలియజేశారు. ప్రధాని మోదీకి ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# చిత్తూరు ఎంపీ ప్రసాద్‌రావుకు ఘన స్వాగతం

## టీడీపీ ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సభ్యులు డి. ప్రసాద్ రావు లోక్ సభలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా చిత్తూరు పార్లమెంటుకు వస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు చంద్రగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. బుచ్చినాయుడు పల్లి మాజీ సర్పంచ్ వేణు ఆధ్వర్యంలో శ్రీనివాస మంగాపురం నుంచి తిరుపతి రూరల్ మండలం మీదుగా రేణిగుంట ఎయిర్పోర్టు వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గం మీదుగా చిత్తూరికి వెళుతున్న ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్కూటర్ ర్యాలీ ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ వేణు మాట్లాడుతూ, చంద్రగిరి నియోజకవర్గంలో 30 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలుపొందారని, అదే విధంగా చిత్తూరు పార్లమెంటులో కూడా తెలుగుదేశం జెండా ఎగరవేసిన ప్రసాద్ రావుకు అభివందనాలని చెప్పారు. ఎంపీ ప్రసాద్ రావుకు స్వాగతం పలికేందుకు తాము వెళుతున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిందాబాద్ అంటూ నాని జిందాబాద్, ప్రసాద్ రావు జిందాబాద్





అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ స్కూటర్ ర్యాలీ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నాగాలమ్మకు పూజలు చేసిన చిత్తూరు ఎంపీ**

**- సన్మానం చేసిన టీడీపీ ఎస్సీ సెల్ విభాగం**

చిత్తూరు పార్లమెంటు సభ్యులు డి ప్రసాద్ రావు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిగా చిత్తూరుకి వెళుతున్న సమయంలో చంద్రగిరి బైపాస్‌లో నాగాలమ్మ ఆలయం వద్ద స్థానిక టిడిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపీ ప్రసాదరావు నాగాలమ్మ ఆలయం కెళ్ళి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయంలో ఎస్.సి. సెల్ మండల అధ్యక్షులు రామారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎంపీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి ప్రసాద్ రావుకు ఎస్సీ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఎంపీ ప్రసాదరావు అందరిని పరిచయం చేసుకుని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు అమ్ములు, మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు శంకర్ , మండారావు, సురేష్, దేశయ్య, రేణుక ,ముని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కాచి చల్లార్చిన నీటినే తాగండి : కమిషనర్

**- శుద్ధి నీటి కేంద్రాల్లో నీటికి పరీక్షలు చేయాలని అధికారులకు ఆదేశం**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వర్షాకాలం నేపథ్యంలో నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, నగర పాలక సంస్థ సరఫరా చేసే నీటికి క్లోరినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేయిస్తున్నామని, ఇదే సమయంలో ప్రజలు తాగే నీటిని శుద్ధి జలమైన తప్పనిసరిగా కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని నగర కమిషనర్ డా. జె అరుణ అన్నారు. ఆదివారం ఉదయం కమిషనర్ తితిదే కళ్యాణ మండపం వద్దన్న టౌన్ సప్లై రిజర్వాయర్, గాయత్రి నగర్ వద్ద సంపు, పైప్ లైన్ ఆఖరి పాయింట్ల వద్ద నీటికి ఆర్సీ టెస్ట్ నిర్వహించారు. నీటి నాణ్యతను స్వయంగా పరీక్షించారు. స్థానిక మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్టాప్ డయేరియా, ఇతర కాలానుగుణమైన వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా నగర ప్రజలకు నాణ్యమైన నీటి సరఫరా కోసం పంపింగ్ పాయింట్లు వద్ద, పైప్ లైన్లలో మధ్య, చివరి పాయింట్ల వద్ద నీటి నాణ్యత తగ్గకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇదే సమయంలో ప్రజలు సైతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా తాగేందుకు వినియోగించే ఏ రకమైన నీటినైనా బాగా కాచి చల్లార్చిన తర్వాతే తాగాలన్నారు. ఈ సీజన్లో బయటి ఆహార పదార్థాలు తీసుకోవడం కనిష్ట స్థాయిలో తగ్గించాలన్నారు. చిన్నపిల్లలు, 50 ఏళ్లు పైబడిన



మంచినీటిని పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ

వారు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం నగరంలో ఇప్పటికే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రెండవ దఫా డ్రైనేజీ కాలువల పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. నగరంలోని ప్రైవేటు నీటి శుద్ధి ప్లాంట్లలో విస్తృతంగా తనిఖీలు చేయాలని నగర పాలక ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈ లోకేష్, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 16 నుంచి గోవిందరాజస్వామి జ్యేష్ఠాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో జూలై 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు ఏడాదికోసారి స్వర్ణకవచాలను తొలగించి శుద్ధి చేసి తిరిగి అమర్చుతారు. ఇందులో భాగంగా జూలై 16న కవచాధివాసం, జూలై 17న కవచ ప్రతిష్ఠ, జూలై 18న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ ఉత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం మహాశాంతి హెూమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయం స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం శతకలశ స్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రతి ఏడాదీ ఆషాడ మాసం, జ్యేష్ఠా నక్షత్రం రోజున ఆలయంలో జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు.

**18 నుంచి కపిలేశ్వర పవిత్రోత్సవాలు:** శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం జూలై 17న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా శైవాగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూలై 18న మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హెూమం, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు. జూలై 19న రెండో రోజు ఉదయం గ్రంథి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ, హెూమం చేపడతారు. జూలై 20న ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు పంచమూర్తులైన శ్రీకపిలేశ్వరస్వామి, శ్రీకామాక్షి అమ్మవారు, శ్రీవిఘ్నేశ్వరస్వామి, శ్రీసుబ్రమణ్యస్వామి, శ్రీచండికేశ్వరస్వామి అలంకరణతో పుర వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావుకు ఘన స్వాగతం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావుకు జిల్లా టీడీపీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఆధ్వర్యం లో రేణిగుంట విమానాశ్రయంలో తెలుగు తమ్ముళ్ళు ఘన స్వాగతం పలికారు. ప్రసాదరావు రాకతో రేణిగుంట విమానాశ్రయం సందడిగా మారింది. ఈ సందర్భంగా దగ్గు మల్ల ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సంబంధించిన విషయాలను గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులతో చర్చలు జరపడం జరిగిందని, వారు అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు.



ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకు సాదరంగా ఆహ్వానం పలుకుతున్న టీడీపీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

## చదువుకున్న వ్యక్తి చిత్తూరు ఎంపీగా గెలుపొందడం హర్షణీయం

**- ప్రసాద రావు నేతృత్వంలో చిత్తూరు ప్రగతి వైపు పయనిస్తుంది**

**- టీటీడీ సీనియర్ నేత సౌందర్ రాజ్**

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చదువుకున్న వ్యక్తి చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా గెలుపొందడం తమ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు చేసుకున్న అదృష్టమని టిడిపి సీనియర్ నేత సౌందర్ రాజ్ అన్నారు. చిత్తూరు జిల్లాకు విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ని ఆదివారం ఆయన ఘనంగా సత్కరించారు. అత్యధిక మెజారిటీతో గెలిచిన చిత్తూరు పార్లమెంటు సభ్యుడికి సౌందర్ రాజ్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రసాద రావు గెలిచిన వెంటనే చిత్తూరు పార్లమెంటును అన్ని రకాల అభివృద్ధి చేయాలని సంకల్పించి, తన పార్లమెంటు అభ్యున్నతి కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి లేఖలను సమర్పించి, సహాయ సహకారాలు కోరడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా పార్టీ క్యాడర్ను సమన్వయ పరిచి, టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం, ప్రసాద్ రావు సమర్ధ నాయకత్వానికి నిదర్శనమన్నారు. తాము కూడా చిత్తూరు పార్లమెంటు సభ్యుడి బాటలో నడిచి ప్రజా సేవ చేసేందుకు వెనకాడ భోమని, ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో చిత్తశుద్ధితో పనిచేస్తామని సౌందర్ రాజ్ అన్నారు.



చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును సన్మానిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు సౌందర్ రాజ్

# గుడిపాల ఏటీఎంలో చోరీ

- సుమారు రూ.25 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు
- గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం మిషన్ కట్టింగ్ - పక్కా ప్లాన్ ప్రకారం చోరీ
- సెక్యూరిటీ లేకపోవడంతోనే ఘటన - ఘటనాపై ఎస్పీ సీరియస్

**గుడిపాల, మేజర్ న్యూస్:** ఏటీఎంలో నగదు దోచుకెళ్లిన సంఘటన గుడిపాల మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటలకి చోటుచేసుకుంది. పోలీసులు వివరాల మేరకు ముసుగు ధరించిన గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం కేంద్రంలోకి చొరబడి గ్యాస్ కట్టర్ తో రెండు ఏటీఎం మిషన్ ను కట్ చేసి అందులో ఉన్న సుమారు 25 లక్షల నగదును దోచుకెళ్లారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపాల పోలీసులు తెలిపారు. ఈ ఏటీఎం కేంద్రానికి సెక్యూరిటీ



చోరీకి గురి అయిన ఏటీఎం

కేంద్రంలో ఏటీఎంలు ఉండవని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా మండల కేంద్రంలో ఈ ఏటీఎంకే కాదు ఎంపీడీవో కార్యాలయానికి , తహసీల్దార్ కార్యాలయానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఏ ఒక్క దానికి కూడా సెక్యూరిటీ లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సెక్యూరిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ...**

గుడిపాల మండలం నందు జరిగిన ఏటీఎం చోరీ ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ చోరీకి పాల్పడిన వారిని త్వరగా పట్టుకునేందుకు సాంకేతికతతో కూడిన ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి, దర్యాప్తు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. చోరీ జరిగిన విధానం, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దొంగల ఆచూకీ కనుగొనేందుకు మరియు చోరీకి సంబంధించిన అన్ని కోణాలను పరిశీలించేందుకు పోలీస్ సిబ్బంది కృషి చేస్తుదన్నారు. దర్యాప్తులో ఎలాంటి అపోహలు లేకుండా, నిర్దిష్ట ఆధారాలు సేకరించి దోషులను శిక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సాంకేతిక భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. బ్యాంకు అధికారులతో, సెక్యూరిటీ సిబ్బందితో సమన్వయం కుదుర్చుకుని, సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సంబందిత పోలీసులకు, డయల్ 100/112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005కు సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈయన వెంట డిఎస్పి రాజగోపాల్ రెడ్డి ,సిఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై నరేంద్ర కుమార్‌లు ఉన్నారు.



# వైద్య సేవలకు లోటు లేకుండా చూడాలి

- పాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** పాండూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం 11:00 గంటల సమయం లో ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే, ఆసుపత్రి ఒకే ఒక సిబ్బంది ఉండడం చూసి, అసహనంకు గురై, జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి వివరాలు తెలిపి, మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టవలసినదిగా కోరారు. హాజరు పట్టికను పరిశీలించారు. ప్రముఖ పారిశ్రామిక వాడకు అతి సమీపంలో ఉన్న ఆసుపత్రి ఉన్నందున, వైద్య సేవలకు లోటు లేకుండా చూడాలని అన్నారు.ఆసుపత్రిలో కానుపు చేసుకున్న ఒక రోజు బిడ్డ తల్లి తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిని అదునాతన భవనం కొఱకు తను ఎంతో కృషి చేసి,భవనం నిర్మాణం అనుమతి తీసుకొచ్చిన విషయం ను గుర్తుకు తెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎస్ఐ ప్రతాప్,స్థానిక కూటమి నేతలు,పత్రికా విలేకరులు పాల్గొన్నారు.





# కేంద్రమంత్రికి సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీవారి దర్శనానంతరం తిరుపతికి విచ్చేసిన కేంద్ర మంత్రి మురుగన్ను అలిపిరి గరుడ సర్కిల్ వద్ద బిజెపి నాయకులు సత్కరించారు. రెండవసారి కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారి దర్శించుకుని తిరుగుపైనమైన కేంద్రమంత్రికి బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి నాయకులకు మంత్రి సూచించారు. బిజెపి నాయకులు రాజేంద్రన్, జనార్దన్ రెడ్డి, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, మోక్ష నాయకులు పార్థసారథి, జయంతి కుమార్, దీపక్ యాదవ్, శాంబోలా హరినాథ్ ఉన్నారు.

# నాయుడుపేటలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి

- నెలవల విజయ్ శ్రీ

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని షాది మహల్‌లో ఆదివారం నెల్లూరు జిల్లా తైక్వాండో 2024 ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, యువనాయకులు నెలవల రాజేష్, జనసేనా నాయకులు ఉయ్యాల ప్రవీణ్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. పోటీలు అనంతరం మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా 786 రఫీ నాయుడుపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం ఆవశ్యకతను వివరించగా స్పోర్ట్స్‌కి సంబంధించి ఇండోర్ స్టేడియం స్పెషల్‌గా కూ



డా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ రెఫరీలు, టిడిపి నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

సూర్యవార్తకు స్పందన

# ఆర్వో మినరల్ వాటర్‌ప్లాంట్ శుభ్రం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సిమల్లవరం పంచాయతీ కాలూరు ఆర్వో ప్లాంట్ వద్ద లోపించిన పారిశుధ్యం అన్న వార్త కు పంచాయతీ అధికారులు స్పందించారు. దీంతో ఆదివారం పంచాయతీ కార్యదర్శి దుష్యంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ అధికా



రులు పారిశుధ్య సిబ్బంది పారిశుధ్య పనులను చేపట్టారు. తాత్కాలికంగా వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేశారు. పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి దుష్యంత్ రెడ్డి సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ, ఆర్వో వాటర్ ప్లాంట్ పంచాయతీకి సంబంధం లేదని చెప్పారు. స్వస్తిక్ అనే స్వచ్ఛంద సంస్థ వారు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. గతంలో ఆర్వో వాటర్ ప్లాంట్ పంచాయతీకి సంబంధించిన ఉద్యోగి నిర్వహించారని, ప్రతి నెల 5000 రూపాయలు పంచాయతీకి జమ చేయడం జరిగిందని చెప్పారు. అయితే గత మూడు సంవత్సరాలగా సర్పంచ్ బయటి వారికి అప్పగించారని వారు పంచాయతీకి ఎటువంటి నగదు చెల్లించలేదని తెలిపారు. దీనిపై సోమవారం ఈవోపీఆర్డి ఆధ్వర్యంలో జారీ చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు మునిరత్నం నాయుడు, పారిశుధ్య సిబ్బంది, ఏఎన్ఎం రెడ్డమ్మ, ఆశ వర్కర్లు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మనోహర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- జిల్లా అధికారులందరూ తప్పని సరిగా హాజరు కావాలి
: జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్‌లో మీకోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఉదయం 10 నుంచి 1గంట వరకు నిర్వహించినట్లు, ఈ కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లాలో డివిజన్, మండల కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో సంబంధిత అధికారులు విడిగా పాల్గొనాలన్నారు.

## బాధితరాలుకి జనసేన చేయూత



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** ఉన్న ఇల్లు కాలి రోడ్డున పడ్డ నిరుపేద గిరిజన కుటుంబంకు జనసేన శ్రేణులు చేయూతనిచ్చి ఆదుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు,తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదంంయ్యపాలెం మండల జనసేన నాయకులు కార్యకర్తలు పాండూరు పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర గిరిజన కాలనీలో పూరి గుడిసెలో నివాసం ఉన్న నిరుపేద గిరిజన మహిళ బుజ్జమ్మకు తమ వంతుగా స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదగా రూ.5500 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల ప్రెసిడెంట్ చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్ తులసి రామ్,ప్రధానకార్యదర్శి పృధ్వి,కార్యదర్శిలు పరుశురాం,కేశవ,గురవయ్య,భాగ్యరాజు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గుణపాడులో రక్తదాన శిబిరం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని గుణపాడులో విశ్రాంత ఉపాధ్యాయులు కె రామిశెట్టి,ఉపాధ్యాయ బృందం, స్థానిక యువత ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నెల్లూరుకు చెందిన రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో రక్తాన్ని సేకరించారు. ఉపాధ్యాయులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తాన్ని అందించారు. ఇప్పటివరకు నిర్వహించిన ఏడు రక్తదాన శిబిరాలకు అపూర్వ సహకారం అందించారని, ప్రస్తుతం నిర్వహించిన 8వ రక్తదాన శిబిరంలో 38 మంది దాతల ద్వారా రక్తాన్ని సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసారి ప్రత్యేకంగా 8 మంది మహిళలు రక్తాన్ని అందించడంపై వారికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం యువత,ఉపాధ్యాయులు ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయడంపై రక్త దాతలకు విశ్రాంత ఉపాధ్యాయులు రామిశెట్టి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు మురళి, రమేష్, కస్తూరి బాబు, నారాయణ రావు, అన్సర్, నాగూరు, వెంకట రమణయ్య,హరికృష్ణ, స్థానిక యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్ :** పట్టణ శివారులో వెలసియున్న గ్రామ దేవత తాళమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులుగౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు విరివిగా పాల్గొని గ్రామదేవత తాళ మ్మకు పొంగళ్ళు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ తో పాటు, ఆలయ కమిటీ నిర్వాహకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో రానిస్తున్న ఎద్దుల గిరీష్ కుమార్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం వేదికగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2024 సీజన్‌లో భాగంగా శనివారం విశాఖ వారియర్స్ వర్సెస్ కోస్టల్ రైడర్స్ మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో మండలంలోని అనుప్పల్లి పంచాయతీ, నూతి గుంటపల్లి గ్రామానికి చెందిన ఎద్దుల చంద్రశేఖర్‌రెడ్డి కుమారుడు ఎద్దుల గిరీష్ కుమార్‌రెడ్డి ఉత్తమ ప్రదర్శన చేశాడు. విశాఖ వారియర్స్ తరఫున ఆడుతున్న అతను తన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు, స్వగ్రామ మైన నూతిగుంటపల్లెలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## హెూమ్‌గార్డ్‌కు డిఎస్‌పి మందలింపు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో భాగంగా పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఏబీఎన్, టీవీ 5 మీడియా రిపోర్టర్స్ శనివారం మధ్యాహ్నం ఫోటో, వీడియో తీస్తుండగా వారి పట్ల దురుసుగా ప్రవర్తించిన హెూమ్ గార్డ్ జయకుమారిపై చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాసరావు కు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన డిఎస్‌పి హెూంగార్డును మందలించి, ఇకపై ఇలాంటి చర్యలుపునరావృతం కాకుండా చూస్తామని మీడియా మిత్రులకు హామీ ఇచ్చారు.



డిఎస్పికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గురజాల

**-ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు**
**- పలుచోట్ల జెండా ఆవిష్కరణ**



**గుడిపాల, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత తనపై ఉందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జనసేన కార్యాలయం వద్ద అలాగే 197 రామాపురం, నారగల్లు గ్రామపంచాయతీలో కూటమి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యేను టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే చిత్తూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలని అందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికలు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్య నాయుడు, నాయకులు చెన్నకేశవలు నాయుడు, చిట్టిబాబు, బాలాజీ నాయుడు, నాగరాజ్ యాదవ్, రూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేకెపీ రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** భారతీయ జవాన్ కిసాన్ పార్టీ (బీజేకేపీ) రాష్ట్ర నూతన కమిటీ ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈమేరకు ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేకేపీ జాతీయ కో ఆర్డినేటర్ సుదర్శి మోహనరావు నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్యక్షుడుగా కె..రాజేశ్వరావు ఉపాధ్యక్షుడుగా డి.నరసింహారెడ్డి, కార్యదర్శిగా బి.శివప్రసాద్, లీగల్ అడ్వైజర్గా ఎస్. రవికుమార్తో పాటు కమిటీ సభ్యులుగా కె.కిశోర్కుమార్ కుప్పస్వామి, శ్రావన్కుమార్, పాండురంగరావు ప్రమాణం చేశారు. అనంతరం సుదర్శి మోహన్ రావు, మాట్లాడదుతూ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ ప్రతినిధులు పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఐక్యతతో ముందడుగు వేస్తూ సమైక్యత కోసం కృషి చేయాలని తెలియజేశారు.






## నేడు కార్పొరేషన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీకోసం- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ప్రతి సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తామని తెలియజేశారు.

## గర్భిణిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం, గొడుగుచింత మొరవ హరిజనవాడలో ఆదివారం జరిగిన సీమంతం కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే తన స్వగ్రామం గొడుగుచింతకు చేరుకోవడంతో భారీగా దుశ్శాలువ, గజమాలతో సత్కరించి గ్రామంలోని ఆహ్వానించారు. అనంతరం మొరవహరిజన వాడలో ఎమ్మెల్యే సమీప బంధువు యన్.డాక్టర్ కృష్ణమూర్తి సతీమణి అన్నపూర్ణమ్మ సీమంతం కార్యక్రమంకు హాజరైన అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మన్నసముద్రం యూత్ ఆర్గనైజేషన్ చేసిన క్రికెట్ టోర్నమెంట్ 22-6-2024 ప్రారంభించారు. దాదాపు 30 జట్లు పాల్గొన్నాయి. తదుపరి జట్లు తలపడంగా చివరికి మంగళం, మన్నసముద్రం ఫైనల్ కి చేరాయి 7-7-2024 మంగళం వర్సెస్ మన్నసముద్రం తలపడంగా మంగళం జట్టు విజేతగా నిలిచింది. మన్నసముద్రం రన్నర్ అప్పగా నిలిచింది, మంగళం చెట్టుకు రూ.10,000లు బహుమ తిగా రన్నర్ ఆఫ్ రూ.7000లు బహుమతిగా ఇచ్చారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఎం చంద్ర,ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టి అజిత్ కుమార్ ఇవ్వడం జరిగింది. మన్న సముద్రం సీనియర్ టిడిపి లీడర్ తాళ్లపాక సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## భక్త జనసంద్రంగా బోయకొండ



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు ఆదివారంసెలవు రోజు కావడం అయినందువల్ల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్నికార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ రాము రాజన్న ప్రసాద్ చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం,వీరకుమార్, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023 - 24 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు 500 మార్కుల పైన వచ్చిన విద్యార్థులకు కావలి పట్టణానికి చెందిన "కాపు బలిజ సంక్షేమ సంఘం" వారి ఆధ్వర్యంలో 9మంది విద్యార్థులకు ఒక్కరికి రూ" 10000 చొప్పున అందజేశారు. ఈ విధంగా పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ప్రెసిపాల్ అయిన పి.శివ సుబ్రమణ్యం కాపు బలిజ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో కాపు బలిజ సంఘం సభ్యులు అయిన తోట.వెంకటశేషయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు,విద్యార్థులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న గాలి మురళి నాయుడు

## గుండేలుగుంట పంచాయతీ సచివాలయం తనిఖీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు గుండేలుగుంట పంచాయతీలో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలకు సుపరిపాలన అందించాలని పంచాయతీలో గత ప్రభుత్వంలో జరిగినటు వంటి ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, భూకబ్జాదారులకు తావు లేకుండా నిజమైన అర్హులకు సేవలు చేయాలని, అదే విధంగా పింఛన్లు, హౌసింగ్ నిర్మాణాలు, భూమి పట్టాలు రెవెన్యూ పరంగా పోలీస్ పరంగా అందరికీ పేదవారికి న్యాయం చేయాలని అక్కడ సచివాలయం అధికారులకు విజ్ఞప్తి చేసి వినతి పత్రం శనివారం అందజేశారు. అనంతరం గ్రామ సమస్యల్లో భాగంగా నీటి సమస్య, కరెంట్ సమస్య ఇంకా అర్హులైన వారికి పింఛనులు, రేషన్ కార్డులు, వికలాంగులకు సధరన్ సర్టిఫికెట్లు, ఇతర సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని దానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహకారం పుష్కలంగా ఉంటుందని గాలి మురళి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణయ్య , గున్నయ్య, లోకనాథం, సాలి రాజా, మాజీ సర్పంచ్ యానాదయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసిపి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. వైయస్సార్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. ప్రధానంగా అమ్మపాలెం గ్రామం వైయస్సార్ పార్టీ నాయకులు ఎన్నో బెదిరింపులు, దారుణలకు పాల్పడి అమ్మ పాలెం ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం. అమ్మపాలెం గ్రామ పంచాయితీ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నుంచి విముక్తి పొందడంతో చాలా సంతోషంగా ఉందని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల పాలనే కొనసాగాలని ఆదివారం అమ్మపాలెం గ్రామ నివాసి జ్యోష్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ. సతీమణి బొజ్జల రిషిత రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు.

## ఘనంగా కిషన్ చంద్ జన్మదిన వేడుకలు

**- పీహెచ్సీలో పలువురు రక్తదానం - గుడి నిర్మాణాలకు విరాళాలు**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కిషన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు రక్తదానం చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంచిపెట్టారు. పచ్చికాపలంలో తెలుగు తమ్ముళ్లు కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. అదేవిధంగా మండలంలో చవనాపల్లి గ్రామంలోనూతనంగా నిర్మిస్తున్న గుడికి కిషన్ చంద్ విరాళం ప్రకటించి యువకులకు చెక్కును అందజేశారు. ఈ క్రమంలో గ్రామస్తులు కిషన్ చందను ఘనంగా సన్మానించి సత్కరించారు. దేవళంపేటలో కేక్ కట్ చేశారు. పండ్ల మొక్కలను కిషన్ చంద్ పంపిణీ చేశారు. వెదురుకుప్పంలో విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు కావలి చక్రి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాహ్మణపల్లిలో కిషన్ చంద్‌ను సన్మానించి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఏపీ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా విభాగం నూతన కమిటీ ఎంపిక



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా విభాగం నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ మేరకు ఆదివారం తిరుచానూరు రోడ్డులోని మహిళా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందులో జిల్లా మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా శాంతి దుర్గ, కార్యదర్శిగా నాగమణి, ట్రెజరర్ గా హరిత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిట్టెమ్మ, వైస్ ప్రెసిడెంట్స్ గా ఈశ్వరమ్మ, మాధవి, డాక్టర్ ఫర్జానా, డాక్టర్ తేజేశ్వరి, చెంచులక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా వనజ, కావమ్మ, చందన, అరుణ, కృష్ణవేణి, ఈసీ మెంబర్స్ అరుణ దీపిక, నిఖిల, ఆదిలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, స్టేట్ కమర్షియల్ టాక్స్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తహసున్నిసా బేగం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మున్సిపల్ పార్కులో ట్రస్టు నిర్వాహకులు తహసున్నిసా బేగం సుమారు 150 మంది విద్యార్థులకు దుప్పట్లు అన్నదానం చేసి మానవతాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలిసి సౌకర్యాలు లేని పిల్లలకు తమవంతుగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి తనలో నైపుణ్యాన్ని వెలికి తీసి విద్యను అభ్యసిస్తే, సమాజంలో ఉత్తమ విద్యార్థులుగా రాణించగలుగుతారని ఆకాంక్షించారు. చదువుతున్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని చెప్పారు.

## వీనస్ స్కాన్స్ ను ప్రారంభించిన డాక్టర్ సుధారాణి

**తిరుపతి కల్చరర్ మేజర్ న్యూస్:** తిరుపతిలోజి స్థానిక రెడ్డి రెడ్డి కాలనీ లో ఆదివారం వీనస్ స్కాన్స్‌ను శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ స్కానింగ్ సెంటర్ అధినేతలు డాక్టర్లు శివతేజ , సందీప్ వీనస్ స్కాన్ సెంటర్ గొప్పతనాన్ని గురించి వివరించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ ఫీజు తో ఎంఆర్ఐ సిటీ ఇతర స్కానింగ్లను అందజేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ పేద ప్రజలకు రోగులకు తక్కువ కాలంలోనే రిజల్ట్ ఇచ్చే విధంగా ఈ ఆధునిక స్కానింగ్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రోగి మరి సహాయకులు బంధువులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ స్కాన్స్ రథసారథి వికాస్ లు ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వారికి ఆహ్వానం పలికారు. ప్రముఖ వైద్యులు పార్థసారధి , సూర్య ప్రకాష్ తది తరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.



## వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఒకటవ పట్టణం టౌన్ పట్టణం సీఐ నరసింహ యాదవ్ శ్రీకాళహస్తి పట్టణంలో వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించారు. వాహనదారులు పలు జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని నిర్మాణంకు విరాళం



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం పద్మాపురం గ్రామ సమైక్య సభ్యులు రాజధాని అమరావతి నిర్మాణం కొరకు విరాళం అందజేశారు. పద్మాపురం గ్రామపంచాయతీలో 30 సంఘాలు ఉంది. ప్రతి ఒక్క సభ్యురాలు వంద రూపాయలు చొప్పున అమరావతి రాజధాని నిర్మాణం కొరకు 30 వేల రూపాయలు ఎమ్మెస్ కు ఇవ్వడం జరిగింది టిడిపి నాయకులు మాధవ నాయుడు మరియు వెలుగు సిబ్బంది ఏపీఎం రోజా ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సమక్షంలో చెక్కుని గ్రామ సమైక్య నుండి 30 సంఘాల నుండి 30 వేల రూపాయలు చెక్కు ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి మునీంద్ర వివో ఏ మేనక వివో అధ్యక్షురాలు చెంచమ్మ డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుపడ్డా నలుగురు వైసీపీ నాయకులు

**బుచ్చినాయుడుకండ్రిగ మేజర్ న్యూస్:** మండలంలోని ఎన్టీఆర్ నగర్ సమీప మామిడి తోటల్లో ఉన్న ఓగదిలో పేకాట అడుతున్న వరదయ్యపాళెం మండలానికి చెందిన నలుగురు నీ అరెస్టు చేసి వారి నుంచి రూ. 52వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటనరసింహ తెలిపారు. ముదస్తు సమచారం మేరకు పేకాట అడుతున్న సమాచారం అందడంతో తమ సిబ్బదితో వెళ్లి నలుగురును ఆరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాటలో ఆరెస్టుయిన వారు వైసీపీకి చెందిన నాయకులుగా తెలిసింది.

## బిల్డింగ్ వర్కర్స్ నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీబాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ మేరకు ఆదివారం వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వేలు మేస్త్రి అధ్యక్షతన కొర్లగుంట కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎం శేఖర్, ఉపాధ్యక్షులుగా చిరంజీవి, గౌరవ సలహాదారుడుగా డి అల్లా బాషా, ప్రధాన కార్యదర్శిగా జే రమణ, కార్యదర్శులు నరసింహులు, కోశాధికారిగా ఈ రాము, కమిటీ సభ్యులుగా విజయ్ కుమార్, తులసి రామిరెడ్డి, పి శ్రీనివాసులు, పి హరి, రెడ్డప్ప కృష్ణ, జయచంద్రలను ఎన్నుకున్నారు.



# చిత్తూరు పార్లమెంట్ సమగ్రాభివృద్ధే ప్రధాన ధ్యేయం

- అన్నదాతలకు అండగా ఉంటా
- మ్యాంగో బోర్డు రూపకల్పనకు చర్యలు
- విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట
- చిత్తూరు జిల్లాకు విశ్వవిద్యాలయం
- ఎంఎస్ఎంఈల స్థాపనకు బీజం
- నిరుద్యోగ యువతకు చేయూత
- స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా యువత భవితకు బాటలు
- పేదోడి ఇంటి కలను సహకారం చేస్తా
- జిల్లాలో సోలార్ వినియోగదారులకు చేయూతనిస్తా
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సమగ్రాభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తానని, ఆ దిశగా ఇప్పటికీ ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల కనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని చెప్పారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులంతా సమన్వయముతో పనిచేసి, ప్రజల హృదయాలను చూరగునాలని, తెలుగుదేశం పార్టీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తల సేవలను టిడిపి అధిష్టానం ఎప్పుడూ గుర్తించుకుని, వారిని గౌరవిస్తుందని దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు తెలియజేశారు.ఆదివారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్ అధ్యక్షతన టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై తెలుగు తమ్ముళ్లకు దిశా నిర్దేశం చేశారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంట్ అభివృద్ధి కోసం తాను చేపట్టబోయే సంస్కరణలకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రజలు తమ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని కోరి కూటమికి అధికారాన్ని కట్టబెట్టిన విషయాన్ని అందరూ గుర్తించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం కూడా ఇప్పటికే ఆ దిశగా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే తాను ఢిల్లీలో కేంద్ర మంత్రుల్ని కలిసి, చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి సంబంధించి, సహాయ సహకారాలు అందించాలని కోరుతూ లేఖలను అందించినట్లు ప్రసాదరావు గారు తెలిపారు. ఇందులో ముఖ్యంగా అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని, మామిడి రైతులకు చేయూత నివ్వాలని, జిల్లాలో మ్యాంగో బోర్డు రూపకల్పనకు సహరించాలని కోరినట్లు వివరించారు. అలాగే జిల్లాలో విద్యా, వైద్యం రంగాలకు పెద్దపీట వేయాలనే సంకల్పంతో జిల్లా కేంద్రంలో విశ్వవిద్యాలయ స్థాపనకు సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ముఖ్య ఉద్దేశంతో ఎంఎస్ఎంఈల స్థాపనకు తోడ్పాటును అందించాలని విన్నవించినట్లు చిత్తూరు ఎంపి తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి తద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పేదోడి ఇంటి కలను సహకారం చేసేందుకు టిట్కో ఇండ్ల నిర్మాణానికి కూడా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాల సహకరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సోలార్ వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. వెనుకబాటుతనం అనే పదాన్ని తీసేసి, పేదలు లేని సమాజాన్ని స్థాపించేందుకు తన వంతు కృషి చేస్తానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. చిత్తూరు పార్లమెంటును ప్రగతి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చొరవ ఎనలేనిది కొనియాడారు. తాను ఏ సహాయాన్ని కోరినా చంద్రబాబు నాయుడు అంగీకరించడం ఆయన సమర్థవంతమైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మునిరత్నం నాయుడు ,మాజీ మేయర్ కటారి హేమలత, రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేంద్ర కుమార్, అశోక్, రాధేయ్ కన్స్ట్రక్షన్స్ అధినేత,యువ నాయకులు రాధేయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, రిటైర్డ్ ఎస్పీ చిన్నస్వామి, టీటీడీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సౌకర్యం కోసమే రెస్ట్ రూమ్ ఏర్పాటు : ఎస్పీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పోలీసుల సంక్షేమంలో బాగంగా ఎస్పీ క్యాంపు ఆఫీస్ డ్రైవర్స్ కొరకు క్యాంపు ఆఫీస్ నందు ప్రత్యేక డ్రైవర్స్ రెస్ట్ రూమ్‌ను పార్కింగ్ షెడ్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం డ్రైవర్స్ రెస్ట్ రూంను



నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందికి మరింత మంచి సేవలందించాలని, వారి సంక్షేమాన్ని మరింత మెరుగుపర్చడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలీస్ సిబ్బంది రోజు వారి విధుల్లో భాగంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారు. వారిని సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ డ్రైవర్స్ రెస్ట్ రూమ్ నిర్మించడం జరిగింది. ఇలా చేయడం ద్వారా వారి పని నాణ్యతను పెంచడం, మంచి పని వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు పనిచేస్తోంది. సిబ్బందికి ఉన్న అన్ని సౌకర్యాలు అందించడంలో మేము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వారి సంక్షేమమే మాకు ముఖ్యం. వారు మనస్ఫూర్తిగా తమ విధులను నిర్వహించగలిగేలా, అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ డ్రైవర్స్ అందరూ తమకు అందించిన ఈ సౌకర్యాలకు ఎస్పీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ .ఆరిఫుల్లా, ఏఆర్ డిఎస్పీలు మహబూబ్ బాష, ఇలియాజ్ బాష, 1వ పట్టణ ఇన్స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి, ఆర్ఐలు భాస్కర్, సుధాకర్, జిల్లా పోలీస్ ఆఫీస్ ఏఓ మోహన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



# తుమ్మలగుంట చెరువును సామాన్య ప్రజల ఆరోగ్యం కోసమే అభివృద్ధి చేశాం

**అభివృద్ధి చేయకపోయి ఉంటే అన్యాక్రాంతమై ఉండేది.**
**16 లక్షలు మొక్కలతో పచ్చదనం... చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా తిరుపతి సమీపంలోని తుమ్మలగుంట సమీపంలో ఒక మంచి క్రీడా మైదానం, ఫ్యామిలీ పార్క్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని, అది ప్రజల ఆస్తి కనుక దానిపై రాజకీయాలు వద్దని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన తిరుపతి నగరంతో పాటు చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు క్రీడా మైదానం, ఫ్యామిలీ పార్క్ కి వచ్చి కొంత సేపు వ్యాయామం, విశ్రాంతి తీసుకుని వెళతారన్నారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా 56 రకాల పూల మొక్కలు, 48 రకాల పళ్ల చెట్లుతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తిరుపతి తుడా నిధులతో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల కోసం ఏర్పాటు చేసిన పార్కు పైన ఇవాళ కొత్తగా ఎన్నికైన పాలకులు రాజకీయ కక్ష తీర్చుకునే విధంగా తుడా , ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ, అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి కరెక్ట్ కాదని అన్నారు. ప్రజల అవసరాల కోసమే తుడా నుంచి తుమ్మలగుంట పార్క్ ని అభివృద్ధి చేయడం జరిగిందే తప్ప, ఇందులో సొంత ప్రయోజనాలు అంటూ ఏమీ లేవన్న విషయాన్ని ప్రస్తుత పాలకులు గ్రహించాలని కోరారు.

తుమ్మల గుంట చెరువును ఆట స్థలంగా మార్చారని చెబుతున్న వారందరికీ ఒకటి చెప్ప దలుచుకున్నా నిజంగా పేరూరు చెరువు నుంచి వరద నీరు వస్తే ఆట స్థలం చుట్టూ నిల్వ చేయడానికి అతిపెద్ద గోతులు తవ్వించడం జరిగిందన్నారు. అంతేకాక పేరూరు చెరువు నుంచి వరద నీరు వచ్చే కాలువలు అన్నీ కూడా ఆక్రమణకు గురై ఇంటి నిర్మాణాలు కూడా చేసేయడం జరిగిందన్నారు. ఒక చుక్క నీరు తుమ్మల గుంట చెరువు కు చేరే పరిస్థితి లేనప్పుడు కొంత మంది ఆక్రమణలకు దిగడంతో అప్పటి ప్రభుత్వం విలువైన భూమి ఆక్రమణ కాకుండా కాపాడలన్న ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. అదే సమయంలో ఒక మంచి క్రీడా ప్రాంగణం, ఫ్యామిలీ పార్క్ ఏర్పాటు చేయాలని బావించి పది మందికి ఉపయోగపడేలా చేశామని ఆయన స్పష్టం చేశారు.



తుమ్మలగుంట క్రీడా మైదానం ఎంతో మంది క్రీడాకారుల ను తయారు చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపిన విషయం ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవా లన్నారు. 16రకాల ఆటలు ఆడేందుకు వీలుగా ఆట స్థలాలతో పాటు పచ్చదనం పెంపొందించే విధంగా 16లక్షల మొక్కలు పాటించడం జరిగిందన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో కూడా క్రీడా మైదానంలో అభివృద్ధి పనులు నిరాటంకంగా సాగాయని, ఆట స్థలాలు అన్నీ పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి పదేళ్ల సమయం పట్టిందన్నారు. ఇదంతా ప్రజలకు మంచి చేయడానికి చేశామే తప్ప ఇందులో ఏలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116